క్లుప్తంగా

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

బత్తలపల్లి: మండలంలోని ఉప్పర్లపల్లి గ్రామంలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు శుక్రవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సాయిమనోహర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం దంపెట్ల గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

గేమేనాయక్ తండాలో..

తనకల్లు: మండల పరిధిలోని గేమేనాయక్ తండా సచివాలయం పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7:30 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి అధికారులు, స్థానిక సంస్థల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

అంగన్‌వాడీ చిన్నారులకు యూనిఫాం అందజేత

పుట్టపర్తి అర్బన్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని జగరాజుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలోని 40 మంది చిన్నారులకు బత్తలపల్లికి చెందిన ఉపాధ్యాయుడు జగదీష్ గురువారం యూనిఫాం అందజేశారు. కార్యక్రమంలో ప్రభాత్ రూరల్ డవలప్‌మెంట్ సభ్యులు ప్రభాకరరెడ్డి, చంద్రాయుడు, అంగన్‌వాడీ కార్యకర్తలు విజయలక్ష్మి, అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపిక



పుట్టపర్తి అర్బన్: ఇటీవల విజయవాడలో జరిగిన సీనియర్ షూటింగ్‌బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జగరాజుపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు సీనియర్ సౌత్‌జోన్ పోటీలకు ఎంపికైనట్లు షూటింగ్‌బాల్ జిల్లా కార్యదర్శి నాగరాజు పేర్కొన్నారు. బాలుర విభాగంలో మధు, జహీర్‌ఖాన్, బాలికల విభాగంలో అనిత, చందన ఎంపికయ్యారన్నారు. ఈనెల 13వ తేదీ నుంచి విజయవాడలో జరిగే సీనియర్ సౌత్‌జోన్ పోటీల్లో వీరు పాల్గొంటారని పీడీలు అజీంబాషా, జ్యోతి, ప్రిన్సిపాల్ రమేష్ బాబు పేర్కొన్నారు.

వైఎస్సార్‌సీపీని బలోపేతం చేద్దాం

కొత్తచెరువు: మండల, గ్రామ స్థాయిలో వైఎస్సార్‌సీపీని బలోపేతం చేసేలా కమిటీలు పని చేయాలని పార్టీ మండల కన్వీనర్ నారేపల్లి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని నారేపల్లిలో జగన్మోహన్ రెడ్డిని స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు సత్కరించారు. అలాగే కొత్తచెరువులో వైస్ ఎంపీపీ అజీజ్‌ను పూలమాలతో సన్మానించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా తిరిగి వైఎస్ జగన్ రెడ్డిని గెలిపించేందుకు అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నాగరాజు, బోయ యల్లప్ప, బాబు, శ్రీరాములు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు జడ్జికి సన్మానం



హైకోర్టు జడ్జి వి.సుజాతకు సత్యసాయి బాబా ఫొటో అందజేస్తున్న దృశ్యం

పుట్టపర్తి టౌన్: శ్రీసత్యసాయి బాబా మహాసమాధి దర్శనార్థం ప్రశాంతి నిలయానికి విచ్చేసిన హైకోర్టు జడ్జి వి.సుజాతను రాష్ట్ర, జిల్లా బెస్త సంఘం నాయకులు గురువారం మర్యాదపూర్వంగా కలిశారు. పూలమాల, శాలువాతో సత్కరించి సత్యసాయి బాబా చిత్రపటాన్ని బహూకరించారు. కార్యక్రమంలో బెస్త సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అశ్వర్థనారాయణ, జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, పుట్టపర్తి టౌన్ అధ్యక్షుడు జైసాయి, నాయకులు చలపతి, కేశవ, బాబు, సాయిరాం, రవి పాల్గొన్నారు.

కందిపప్పు పరిశీలన



స్థానికులతో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీధర్

ఓడీ చెరువు: రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న కందిపప్పు నాణ్యతను గురువారం తహసీల్దార్ శ్రీధర్, సివిల్‌సప్లయ్ స్టాక్స్ రవిప్రసాద్ పరిశీలించారు. ప్రతి నెలా రేషన్ బియ్యంతో పాటు కంది పప్పును కూడా సరఫరా చేయాలని చౌకధాన్యపు డిపో-2 కార్డుదారులు కోరారు. అనంతరం లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లిన అధికారులు.. వారి ఎదుటే కందిపప్పును ఉడికించి చూపించారు. కార్యక్రమంలో రేషన్‌డీలర్లు రమేష్, జబీవుల్లా పాల్గొన్నారు.

ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యేలు పీవీ సిద్దారెడ్డి, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



నల్లచెరువు: ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి



రాప్తాడు: పథకాల కరపత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

నల్లచెరువు: అర్హుల ఇంటి వద్దకే ప్రభుత్వం సంక్షేమ ఫలాలను అందజేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని దామావాండ్లపల్లి, కే.పూలకుంట గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం నుంచి చేకూరిన లబ్ధిని వివరించారు. లబ్ధిదారులకు పథకాల బుక్‌లెట్లను అందజేశారు. ఏవైనా పరిష్కారానికి నోచుకోని సమస్యలను తెలియజేస్తే తక్షణం పరిష్కరిస్తామన్నారు. దామావాండ్లపల్లిలో డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో తాము చాలా ఇబ్బంది పడుతున్నట్లు గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. డ్రైనేజీ కాలువల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. ఇళ్ల స్థలాలకు పొజిషన్ సర్టిఫికెట్లు అందజేయాలని వీఆర్వోకు సూచించారు. విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కే.పూలకుంట గ్రామస్తులు కోరారు. వెంటనే తగినన్ని కరెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలని ఏఈ వాగ్దేవికి సూచించారు. కేన్సర్‌తో బాధపడుతున్న షాన్వీ అనే చిన్నారికి సిమ్స్ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని డాక్టర్లకు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు అనిత, వైస్ ఎంపీపీ నారాయణ స్వామి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథ నాయుడు, సర్పంచ్ యూసుఫ్, ఎంపీటీసీలు భాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ నాగభూషణ, డైరెక్టర్ ఆదిమూర్తి, మాజీ ఎంపీటీసీ రమణ, మాజీ సర్పంచులు రవికుమార్‌రెడ్డి, అక్బర్, సుధాకర్, రమణారెడ్డి, నాయకులు బసిరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, డాక్టర్ శంకర్, బట్టీ హైదర్‌వలి, శ్రీధర్ రెడ్డి, రవీంద్రారెడ్డి, రాజప్ప, లక్ష్మీపతియాదవ్, నాగభూషణ యాదవ్, దొడ్డెప్ప, గోవిందురెడ్డి, సిద్ద ఆదెప్ప, రఫీ, రామాంజినేయులు, శంకర తదితరులు పాల్గొన్నారు.

రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

రాప్తాడు: జగనన్న మేలు మరువలేం బంగారమ్మ ఆదెమ్మ కుటుంబానికి గత మూడేళ్లలో రూ.8,28,538 దాకా లబ్ధి చేకూరింది. ఈ కుటుంబంలో ఐదుగురు కుటుంబ సభ్యులు ఉన్నారు. ఈ కుటుంబానికి వైఎస్సార్ బీమా కింద రూ.2 లక్షలు, వైఎస్సార్ సున్నా వడ్డీ (డ్వాక్రా) రూ.3,764, వైఎస్సార్ పింఛన్ కానుక కింద రూ.1,00,750, వైఎస్సార్ చేయూత పథకం కింద రూ.18,750, ఇంటి స్థలం రూ.2 లక్షలు, ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్ష లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చదివి వినిపించారు. రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యమని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు.గత ప్రభుత్వాలు నియోజకవర్గ అభివృద్ధిని చిన్నచూపు చూడడంతో ఆశించిన మేర అభివృద్ధి జరగలేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం జగన్‌మోహన్ రెడ్డి చొరవతో రాప్తాడును మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపలోనూ గ్రామ ప్రజలు ఎమ్మెల్యేను ఆప్యాయంగా పలకరించారు.

పార్టీలకతీతంగా పథకాల మంజూరు

గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ సభ్యులు, టీడీపీ సానుభూతి పరులకే పథకాలు అందేవని, ప్రస్తుతం తాము పార్టీలు,కులమతాలకతీతంగా అర్హులందరికీ వలంటీర్ల ద్వారా గడప గడపకూ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పాలన సాగిస్తున్నారన్నారు. రైతు ప్రభుత్వమంటే మాదే అని గర్వంగా చెప్పుకునేలా జగనన్న రైతులకు అండగా ఉంటున్నారన్నారు. మూడేళ్లలో జగనన్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను పరుగులు పెట్టిస్తున్నారన్నారు. గత మూడేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. దీంతో ఒక్కసారిగా ప్రజల నుంచి భారీ స్పందన లభించింది.

పౌష్టికాహారం పంపిణీ

స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే అకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారులు, తల్లులకు ప్రభుత్వం మంజూరు చేసిన పౌష్టికాహారాన్ని ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, పిల్లలు చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహారం తీసుకునేలా చూడాలన్నారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తహీనతను నివారించొచ్చన్నారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామంలో పలువురికి ఆర్థిక సాయం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ యర్రగుంట జనార్ధన్ రెడ్డి, తహసీల్దార్ లక్ష్మీనరసింహులు, ఎంపీడీఓ సాల్మన్, హౌసింగ్ ఏఈ దేవరకొండ రామ్మూర్తి, ట్రాన్స్‌కో ఏఈ రమాదేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఝాన్సీ రాణీ, నాగరత్నమ్మ, అగ్రి బోర్డ్ చైర్మన్ కేశవ రెడ్డి, మరూరు సొసైటీ అధ్యక్షుడు కొండారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గవ్వల పరంధామ, బీసీ సెల్ నాయకుడు పసుపుల ఆదినారాయణ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జూటూరు శేఖర్, యూత్ మండల కన్వీనర్ చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి, నాయకులు నారాయణ స్వామి, చిట్రా వెంకటరాముడు, ఎల్ఐసీ వెంకటరాముడు, పూజారి ఓబులయ్య, సాకే చంద్ర, మన్నల రవి, చిరుతల నాగేంద్ర, నారాయణ, బోయ రాము, జయన్న, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు స్వామి వివేకానంద



బుక్కపట్నంలో వివేకానంద విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

పుట్టపర్తి/కదిరి టౌన్/ధర్మవరం అర్బన్/ధర్మవరం : బుక్కపట్నం డిగ్రీ కళాశాలలో గురువారం వివేకానంద జయంతి సందర్భంగా యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివేకానంద బోధనలను నేటి యుత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పలమనేరు ప్రిన్సిపాల్ వెంకటేశ్ నాయక్, పెనుకొండ అధ్యాపకులు రంగనాయకులు, స్థానిక వాణిజ్య విభాగం అధ్యాపకులు చంద్రమోహన్ పాల్గొన్నారు. ధర్మవరం పట్టణంలోని వివేకానంద డిగ్రీ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కదిరి పట్టణంలోని బాలికల పాఠశాల ఆవరణలోని స్వామి వివేకానంద విగ్రహానికి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, తదితరులు నివాళులర్పించారు. కార్యక్రమంలో మినిస్ట్రీస్ ఆఫ్ రైల్వే పీఏసీ మెంబర్ తలుపుల గంగాధర్, భవన కార్మికుల రాష్ట్ర కోకన్వీనర్ వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షుడు డీఎల్ ఆంజనేయులు పాల్గొన్నారు. ధర్మవరంలోని శ్రీ సత్యకృప మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువజన ఉత్సవాల్లో భాగంగా విజేతలైన వారికి బహుమతులు అందించారు.

ప్రజా సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

ముదిగుబ్బ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కొడవాండ్లపల్లి గ్రామంలో ఎంపీపీ ఆదినారాయణ, వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ ఇందుకూరి నారాయణరెడ్డి తదితరులతో కలిసి గుడ్ మార్నింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. పథకాల లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రమణారెడ్డి, కృష్ణారెడ్డి, శివారెడ్డి సర్పంచులు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

ధర్మవరం అర్బన్: ముదిగుబ్బ మండలం కొడవండ్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి గురువారం రూ.50 వేల విరాళాన్ని గ్రామస్తులకు అందజేశారు.

ఫ్యామిలీ ఫిజీషియన్‌తో ఇంటి వద్దకే వైద్యం



రోగులకు వైద్య చికిత్సలు అందిస్తున్న వైద్యాధికారి జ్యోతిర్మయి

తాడిమర్రి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా ఇంటి వద్దకే వచ్చి వైద్యం అందిస్తామని వైద్యాధికారి జ్యోతిర్మయి పేర్కొన్నారు. మండలంలోని నిడిగల్లు గ్రామంలో 104 వాహన సిబ్బందితో కలసి గురువారం ఆమె గ్రామస్తులకు వైద్య చికిత్సలు అందించారు. మందులు పంపిణీ చేశారు.

వైద్య చికిత్సల కోసం మండల కేంద్రంలోని పీహెచ్‌సీకి వెళ్లాల్సిన పని లేదన్నారు. పది రోజులకు ఒకసారి గ్రామంలో 104 వాహనం ద్వారా గ్రామస్తులకు వైద్య సేవలు అందిస్తామన్నారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే రోగాలు దరిచేరవన్నారు. రోజూ పోషక విలువలు ఉన్న తాజా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం కృష్ణమ్మ, ఆశాకార్యకర్త, 104 సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించేందుకు కృషి



అల్ట్రా జనరల్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రశాంతి నిలయం: రోగులకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని అల్ట్రా విజన్ ఆస్పత్రి డాక్టర్ బొగ్గు సురేశ్ అన్నారు. గురువారం సాయంత్రం సత్యమ్మ గుడి సర్కిల్‌లో అల్ట్రా విజన్ ఆస్పత్రి భవనంలో కొత్తగా అల్ట్రా జనరల్ క్లినిక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుద్దుకుంట ఫౌండేషన్ సహకారంతో అల్ట్రా విజన్ ఆస్పత్రిలో ప్రతి రోజూ మధ్యాహ్నం వరకూ ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. కొత్తగా ప్రారంభించిన అల్ట్రా జనరల్ క్లినిక్ సాయంత్రం 5 గంటల నుంచి నిపుణుడు డాక్టర్ అశ్వర్థకుమార్ అందుబాటులో ఉంటారని చెప్పారు. కార్యక్రమంలో పుడా చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ చైర్మన్ మాతంగి తిప్పన్న, కౌన్సిలర్లు చెరువు భాస్కర్‌రెడ్డి, సూర్యగౌడ, సీపీఓ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం



కడపనాగేపల్లిలో బోరు వేసేందుకు పూజ చేస్తున్న ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి: బుక్కపట్నం మండలం బుచ్చయ్యగారిపల్లి పరిధిలోని కడపనాగేపల్లిలో గురువారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆదేశాలతో బోరు వేయించారు. సుమారు 3 ఇంచుల నీరు రావడంతో గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారమైందని ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా యూత్ నాయకుడు గోవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు బట్టల కేశప్ప తెలిపారు. ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా నీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అందులో భాగంగా బోరు వేయించారన్నారు. కార్యక్రమంలో నాయకులు పోతిరెడ్డి, లోసారి వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతి

పుట్టపర్తి: బుక్కపట్నం మండల కొత్తకోట గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు పల్లగొర్ల కిష్టయ్య (45) ఇటీవల అనంతపురం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలిసిందే. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు కొత్తకోట సోమశేఖరరెడ్డి, సీనియర్ నాయకుడు దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి తదితరులు గురువారం వేర్వేరుగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కిష్టయ్య మృతదేహానికి నివాళులర్పించి, సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, సర్పంచులు గోవిందరెడ్డి, రమణయ్య, పాల్గొన్నారు.

చేనేత కార్మిక యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

పుట్టపర్తి టౌన్: ఏపీ చేనేత కార్మిక యూనియన్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్లను చేనేత జౌళీ శాఖ జిల్లా అధికారి రమేష్ గురువారం కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామ్మోహన్, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, దశరథ, మార్కెండేయ, గోవిందు, మధుసూదన్, వెంకటరమణ పాల్గొన్నారు.

సానేవారిపల్లిలో పొలం బడి



రైతులకు సలహాలు ఇస్తున్న జిల్లా వ్యవసాయాధికారి సుబ్బరావు

ముదిగుబ్బ: మండల పరిధిలోని సానేవారిపల్లి వద్ద గురువారం రైతు సురేంద్రనాయుడు పొలంలో నిర్వహించిన పొలం బడి కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయాధికారి ఎస్వీ సుబ్బరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడులు వచ్చేలా 14 వారాల పాటు శిక్షణ ఇచ్చి పండించిన పంటను విత్తన ఉత్పత్తి ద్వారా అధిక దిగుబడి వచ్చే విధంగా ప్రభుత్వం తగిన సదుపాయం కల్పిస్తుందన్నారు. రైతులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏడీఏ సత్యనారాయణ, ఏఓ సుమతి, సర్పంచ్ రమణ పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు

బత్తలపల్లి/గాండ్లపెంట/ఎన్పీకుంట/ముదిగుబ్బ/కనగానపల్లి: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కోడి పందేలు నిర్వహించేందుకు కత్తులు కట్టి కష్టాలు తెచ్చుకోవద్దని ధర్మవరం రూరల్ సీఐ మన్సూరుద్దీన్, ఎస్ఐ టీపీ శ్రీహర్ష హెచ్చరించారు. గాండ్లపెంట మండల పరిధిలోని మలమీదపల్లి, సామచేనుబైలు తదితర గ్రామాల్లో పోలీసులతో కలిసి ఎస్ఐ మల్లికార్జునరెడ్డి పర్యటించారు. అనవసరంగా కేసులు నమోదైతే భవిష్యత్తులో ఇబ్బంది పడతారని యువకులను, గ్రామస్తులకు హెచ్చరించారు. ఎన్పీకుంట మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సద్గురుడు హెచ్చరించారు. గురువారం కోడిపందేలు, జూదం వంటి అసాంఘిక కార్యక్రమాలను ప్రభుత్వం నిషేధించినట్లు తెలిపారు. ముదిగుబ్బ మండల పరిధిలోని ఇరికిరెడ్డిపల్లి, బసిరెడ్డిపల్లి గ్రామాల్లో పట్నం ఎస్ఐ శరత్‌చంద్ర పర్యటించారు. కనగానపల్లి మండలంలో మద్దెలచెరువు, శివపురం, వేపకుంట గ్రామాల్లో ఎస్ఐ హనుమంతరెడ్డి పర్యటించారు.

ఈద్గా మైదానంలో బోరు తవ్వకం



బోరు నుంచి పుష్కలంగా నీరు రావడంతో హర్షం వ్యక్తం చేస్తున్న ముస్లింలు

ఎన్పీకుంట: ముస్లింలకు ఇచ్చిన హామీని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి నెరవేర్చారు. మండల కేంద్రానికి చెందిన పలువురు ముస్లింలు స్థానిక ఈద్గా మైదానంలో నీటి సౌకర్యార్థం బోరు వేయించాలని గతంలో ఎమ్మెల్యేను కోరగా వేయిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ఎంపీపీ నిధులతో గురువారం బోరు వేయించగా పుష్కలంగా నీరు వచ్చాయి. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు అబ్దుల్‌సుబహాన్, మాజీ మండల కన్వీనర్ బాబాఫక్రుద్దీన్, మండల ఖాజీ హజ్రత్ యూసుఫ్, ముస్లిం మత పెద్దలు బాబయ్య, పీరాసాహెబ్, బావా, హైదర్‌వలీ, షాకీర్, రఫీ, మౌలా పాల్గొన్నారు.

ఈ-కేవైసీ తప్పనిసరి



వేరుశనగ పొలాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రమణారెడ్డి

ధర్మవరం రూరల్: పీఎం కిసాన్ పథకం కోసం ప్రతి రైతు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రమణారెడ్డి సూచించారు. గురువారం మండల పరిధిలోని దర్శనమల రైతు భరోసా కేంద్రంలో రైతులతో ముఖాముఖి నిర్వహించారు. పంటలు సాగు చేసుకున్న రైతులు ఈ-క్రాప్ బుకింగ్ చేయించుకోవాలన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు కావల్సిన ఎరువులు, పురుగు మందులు లభిస్తాయన్నారు. 155251 అనే కాల్ సెంటర్‌కు ఫోన్ చేసి, పంటలకు ఆశించే చీడ పీడల నివారణ, ప్రభుత్వ పథకాల గురించి తెలుసుకోవచ్చన్నారు. అనంతరం రైతులు, అధికారులతో కలిసి వేరుశనగ పొలాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏడీఏలు కిష్టయ్య, సన్నపుల్లా, వ్యవసాయాధికారి చిన్న వీరాస్వామి, సర్పంచ్ గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

చౌడేశ్వరీ దేవి జ్యోతుల ఉత్సవాలకు ఆహ్వానం



ఎమ్మెల్యే కేతిరెడ్డికి ఆహ్వాన పత్రిక అందిస్తున్న తొగటవీర క్షత్రియ సేవా సంఘం సభ్యులు

ధర్మవరం: పట్టణంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే చౌడేశ్వరిదేవి సామూహిక జ్యోతుల మహోత్సవానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని తొగటవీర క్షత్రియ సేవా సంఘం సభ్యులు ఆహ్వానించారు. గురువారం ఎమ్మెల్యే నివాసంలో ఆహ్వాన పత్రిక అందజేశారు.

క్రీడలతో మానసికోల్లాసం

ధర్మవరం అర్బన్: క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని కౌన్సిలర్ గోరకాటి పురుషోత్తం రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు డోలా రాజారెడ్డి తెలిపారు. స్థానిక ఎమ్మార్సీ మైదానంలో జరుగుతున్న టీచర్స్ షటిల్ టోర్నీలో భాగంగా గురువారం గ్రూప్-బీలో జట్లకు పోటీలు నిర్వహించారు. అనంతరం వార్డు కౌన్సిలర్ గోరకాటి పురుషోత్తంరెడ్డిని టోర్నీ నిర్వాహకులు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు కృష్ణప్రసాద్, రాజా, నాగేంద్ర, మధు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

గాండ్లపెంట: మండల పరిధిలోని వేపరాల మాజీ సర్పంచ్ వద్దిరెడ్డి కొండారెడ్డి (80) బుధవారం రాత్రి అనారోగ్యంతో స్వగృహంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి గురువారం గ్రామానికి వెళ్లి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కొండారెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ తాతం జగన్మోహన్, మాజీ జెడ్పీటీసీ భాస్కరరెడ్డి లోకేశ్వరరెడ్డి, పురుషోత్తం రెడ్డి, హరినాథరెడ్డి, వెంకటరమణ నాయక్ పాల్గొన్నారు.

నేటి నుంచి క్రికెట్ పోటీలు

నల్లచెరువు: సంక్రాంతి సంబరాల్లో భాగంగా మండల పరిధిలోని ఎం.అగ్రహారంలో శుక్రవారం నుంచి క్రికెట్ పోటీలను నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ నాయకుడు సానే హరినాథ్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు.

వడ్డే ఓబన్నకు నివాళి

పుట్టపర్తి: బుక్కపట్నం మండలం బుచ్చయ్యగారిపల్లిలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలను తిరుపతి డీఎస్పీ వేణుగోపాల్ ఆ సంఘం నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బట్టల కేశప్పాదెప్ప, షణ్ముగ, డీలర్ నాగేంద్ర, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నల్లమాడ: ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముద్రించిన వైఎస్సార్‌సీపీ నూతన సంవత్సర క్యాలెండర్లను గురువారం నల్లమాడ-1 సచివాలయ ఆవరణలో గురువారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ డీ.కుళ్లాయినాయక్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టీడీ కేశవరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పొరకల రమణ, నల్లమాడ పట్టణ కన్వీనర్ కదిరిసాని వేణుగోపాల్ గౌడ్, మాజీ కన్వీనర్ పొరకల రామాంజనేయులు, ఎంపీటీసీ శివారెడ్డి, అంజినాయక్, నాయకులు రెడ్డెప్ప, చంద్రశేఖర్‌రెడ్డి, ఓబిరెడ్డి, షంషీర్, మహమ్మద్ రఫీ, అనిల్, రవీంద్ర, రమణమ్మ పాల్గొన్నారు.

కొత్తచెరువు వైఎస్సార్‌సీపీ టౌన్ కన్వీనర్‌గా భాస్కర్



కొత్తచెరువు: కొత్తచెరువు వైఎస్సార్‌సీపీ టౌన్ కన్వీనర్‌గా వడ్డె భాస్కర్‌ను గురువారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కమిటీ ప్రధాన కార్యదర్శులుగా శ్రీరాములు, ముష్కిన్, కార్యదర్శులుగా వెంకటరాముడు, గిరి, సంయుక్త కార్యదర్శులుగా పి.వెంకటరాముడు, ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా ఫణిశేఖర్, మహబూబ్ బాషా, బాబా, సుబ్బారావు, మురళీ, కృష్ణమూర్తి, చంద్రశేఖర్, కేశవ, రామయ్య, సురేంద్ర, లోకేష్, ఆంజనేయులు, జిలాన్‌ఖాన్, బాబు, రామును ఎన్నుకున్నారు.